# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 85 బుధవారం 24-12-2025 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు

- నియోజక వర్గ ఇన్చార్జీలు


Contact No: 98497 07349


## అదనపు డీజీగా రాచకొండ సిపి




రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్ కి అడిషనల్ డీజీగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

# బ్రిటన్‌ను వీడి స్వదేశానికి వస్తున్న డాక్టర్లు..




దశాబ్దాల కాలంగా భారతీయ డాక్టర్లకు కలల గమ్యస్థానంగా ఉన్న బ్రిటన్ 'నేషనల్ హెల్త్ సర్వీస్' (చీనా) ఇప్పుడు తన ప్రాభవాన్ని కోల్పోతోంది. నైపుణ్యం కలిగిన భారతీయ వైద్యులు, నర్సులు ఇప్పుడు యూకేను వీడి స్వదేశానికి చేరుకుంటున్నారు. మరికొందరు ఇతర దేశాలకు వలస వెళ్తున్నారు. అయితే వీరంతా యూకేను వీడడానికి భారీగా పెరిగిన పన్నులు, ఆకాశాన్ని అంటుతున్న జీవన వ్యయం, కఠినతరమైన వీసా నిబంధనలేనని తెలుస్తోంది. దశాబ్దాలుగా భారతీయ వైద్యులు, నర్సులకు అత్యంత ఇష్టమైన విదేశీ గమ్యస్థానంగా ఉన్న బ్రిటన్ జాతీయ ఆరోగ్య సేవ (చీనా).. ఇప్పుడు తన ఆకర్షణను కోల్పోతోంది. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యుత్తమ వైద్య వ్యవస్థగా పేరొందిన బ్రిటన్ నుంచి భారతీయ వైద్యులు ఇప్పుడు పెద్ద సంఖ్యలో నిష్క్రమిస్తున్నారు. కేవలం వైద్య వృత్తిపై అసంతృప్తితోనే కాకుండా.. పెరిగిన ఆర్థిక భారం, కఠినమైన వలస నిబంధనలు, భవిష్యత్తుపై అనిశ్చితి వీరిని ఈ నిర్ణయం వైపు పురికొల్పుతున్నాయి. బ్రిటన్ పార్లమెంటులో ఇటీవల సమర్పించిన గణాంకాల ప్రకారం.. భారతీయులకు జారీ చేసే 'హెల్త్ అండ్ కేర్ వర్కర్' వీసాల సంఖ్య భారీగా తగ్గింది. భారతీయ జాతీయులకు ఇచ్చే వీసాలు ఏకంగా 67 శాతం పడిపోగా.. నర్సులకు ఇచ్చే వీసాల్లో 79 శాతం క్షీణత నమోదైంది. దీనిని బట్టి భారతీయ వైద్య నిపుణులు యూకే కంటే ఇతర దేశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని స్పష్టం అవుతోంది. భారతీయ వైద్యులు యూకేను వీడటానికి ప్రధాన కారణం ఆర్థిక ఒత్తిడిగా తెలుస్తోంది. ఎన్‌హెచ్‌ఎస్‌లో పనిచేసే సీనియర్ కన్సల్టెంట్లు తమ ఆదాయంలో 45 శాతం ఆదాయపు పన్నుగా, మరో 2 శాతం నేషనల్ ఇన్సూరెన్స్‌గా చెల్లించాల్సి వస్తోంది. వీటికి తోడు పెన్షన్ పథకం కోసం మరో 12.5 శాతం వెచ్చించాలి. ఇక జూనియర్ డాక్టర్ల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఆకాశాన్ని అంటుతున్న గృహ అద్దెలు, జీవన వ్యయంతో పోలిస్తే వారు పొందుతున్న జీతాలు ఏమాత్రం సరిపోవడం లేదని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అజయ్ నారాయణ్ అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా భారతీయ వైద్యులకు డిమాండ్ పెరగడంతో వారు ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఆస్ట్రేలియా, కెనడా, గల్ఫ్ దేశాలు మెరుగైన జీతాలతో పాటు తక్కువ పన్నులు, సులభతరమైన పౌరసత్వ నిబంధనలను ఆఫర్ చేస్తున్నాయి. మరోవైపు బ్రిటన్ ప్రభుత్వం నికర వలసలను తగ్గించాలనే లక్ష్యంతో నిబంధనలను కఠినతరం చేస్తోంది. నైపుణ్యం కలిగిన విదేశీ వర్కర్లపై ఈ విధానాలు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.ఒకప్పుడు వైద్యులకు కొరత ఉన్న ఎన్‌హెచ్‌ఎస్‌లో ఇప్పుడు పోటీ పెరిగింది. ఒక్కో పోస్టుకు వందలాది దరఖాస్తులు వస్తున్నాయి. విదేశీ వైద్యులకు తప్పనిసరి అయిన పి.ఎల్.ఎ.బి పరీక్షల సంఖ్యను కూడా తగ్గించాలని నిబంధనలు మారుతున్నాయి. ఈ పరీక్షలు అత్యంత ఖరీదైనవి కావడంతో పాటు ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగ భరోసా లేకపోవడం టెక్కీలను నిరాశకు గురిచేస్తోంది.

## షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు.






క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో)

ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డీస్పీ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో, కోదాడ షీ టీం వారు పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల లో షీటీమ్స్, సైబర్ నేరాల పై పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. కోదాడ షీ టీం ఎస్సై మల్లేశం మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ కే. నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి.సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై.1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను, ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ప్రసాద్ ,కోదాడ షీ టీం మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కానిస్టేబుల్ నరేంద్రబాబు, పోలీస్ కళాబృందం సభ్యులు గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, సత్యం,విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసుల అండ.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, గుడిబండ. డిసెంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుడిబండ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ కుటుంబానికి పోలీసు శాఖ మానవత్వంతో అండగా నిలిచింది. కమలాకర్ కుటుంబ సభ్యులైన తల్లి, సోదరికి గుడిబండ గ్రామంలోని పోలీసు శాఖకు చెందిన వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు తమ వంతు సహాయంగా రూ.65,000/-లు నగదును మంగళవారం అందజేశారు.ఈ నగదు సహాయాన్ని గ్రామ మొట్టమొదటి యస్ఐ (రిటైర్డ్) పులి వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమారి, ఎస్కే మదర్ సాబ్, కాలతిరిపి తిరుపయ్య, ఊదర వెంకటరత్నం ల చేతుల మీదుగా కమలాకర్ కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా రిటైర్డ్ యస్ఐ పులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామంలో పోలీసు శాఖకు చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఎలాంటి ఆపదలు, అవసరాలు ఎదురైనా పోలీసు అధికారులు అందరూ ఐక్యంగా నిలబడి సేవ చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కమలాకర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పోలీసు శాఖ పరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్లు త్వరితగతిన అందేలా జిల్లా ఎస్పీని కలిసి కుటుంబ పరిస్థితిని తన వంతుగా వివరించి సహకారం అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా కమలాకర్ కుటుంబ సభ్యులు నగదు సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో పోలీసు శాఖ తమకు అండగా నిలవడం మరువలేనిదని వారు భావోద్వేగంగా పేర్కొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు...

ప్రజల అపూర్వ స్పందనతో మూడవ రోజు విజయవంతంగా కొనసాగిన సుంకిరెడ్డి...



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మాడుగుల: - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు..టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో.మాడుగుల పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి ఫంక్షన్ హాల్లో. గ్రామీణ ప్రాంత పేద ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తూ"ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ" వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి శస్త్ర చికిత్స శిభిరం సేవలు మూడవ రోజు ప్రజల భారీ స్పందనతో విజయవంతంగా కొనసాగుతున్నాయి.. మంగళవారం ఉచిత కంటి వైద్య శిభిరానికి..దాదాపుగా 700 మందికి పైగా సందర్శించగా.464 మందికి ఉచిత కంటి పరీక్షల నిర్వహణ280 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ.20 మంది పేషెంట్లను కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక.ఈ సందర్భంగా ఐక్యత మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..."సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ ద్వారా సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా కార్యక్రమంలో బాగంగా,గ్రామాల్లో ఉచిత హెల్త్ క్యాంప్ లు మరియుమండలాల వారిగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా నిలిచేందుకు కృషి చేస్తున్నారని,ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనే గ్రామీణ ప్రాంతాల్లో కంటి శిభిరం యొక్క అవశ్యకత తెలియజేస్తుంది,ఇలాంటి సేవా కార్యక్రమాలు ఐక్యత ఫౌండేషన్ ద్వారా నిరంతరం కొనసాగుతాయని.మూడు రోజులుగా ఈ శిబిరాన్ని 1450 మందికి పైగా సందర్శించగా,980 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా, 640 మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేయగా,39 మంది పేషెంట్లను కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో...ఐక్యత ఫౌండేషన్ మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి తో పాటు ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,యాదయ్య,శ్రీపతి, శేఖర్, శ్రీను, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం.

శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. డిసెంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో కాలవ ఒడ్డు శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం. పుష్య మాసం ది. 23-12-2025, 1 వ మంగళవారం, సందర్భంగా మన చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ శ్రీ రామ జయ రామ జయజయ రామ అంటూ స్మరిస్తూ మొక్కులు తీర్చుకుంటూ , స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు చేస్తారు. ఆలయం అర్చకులు. ఈరోజు భక్తులు చేత ప్రత్యేకంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు. తదనంతరం అన్నదానం చేయించిన దాతలు, చిలుకూరు వాస్తవ్యులు శ్రీ మంకెన వెంకట్రావు , లక్ష్మీ దేవి, కూతురు కిరణ్మయి, మరియు. కోదాడ వాస్తవ్యులు శ్రీ రావెళ్ళ సత్యనారాయణ, అన్నపూర్ణ, కూతురు రక్షిత, మండల శాఖ అధ్యక్షుడు సోందుమియా ఆర్థిక సహాయం చేసారు. భక్తులకు ఆలయం కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి అన్నదానం. కార్యక్రమంలో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాదారపు లక్ష్మయ్య, కట్టెకోల చంద్రయ్య, చలమయ్య గారి శ్రీను, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, గోపయ్య, వీరభద్రం, రోజా భవానీ, లక్ష్మీ లావణ్య మంగమ్మ పద్మ, తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఆలయం సంప్రదాయం ప్రకారం అన్నదానం చేయించిన భక్తులకు స్వామి వారి దివ్య ఆశీస్సులతో, మెమోంటో తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయం ఛైర్మన్ కమిటీ సభ్యులు వారి గ్రామస్తులు, కోదాడ, హుజూర్ నగర్, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.





## నల్లచెరువు గ్రామ నూతన సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య ని సన్మానించిన...



తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

క్రై మ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మాడుగుల: –

మాడ్గుల మండలం:–నల్లచెరువు గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి సహకారంతో గెలుపొందిన,సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య ,ఉప సర్పంచ్ లలిత మల్లయ్య,వార్డు సభ్యులు సురేష్,పద్మమ్మ పోతురాజు,రామాంజనేయుల,సువర్ణ అంజయ్య బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల్ మండలం నల్లచెరువు గ్రామ నూతనంగా గెలిచిన సర్పంచ్ కట్ట జేయమ్మ యాదయ్య సన్మానించిన...



– తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: – మాడ్గుల్ మండలం నల్లచెరువు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీబలపరిచినఉప సర్పంచ్ రసిక లలిత మల్లయ్య వార్డు సభ్యులు రామాంజనేయులు సువర్ణ అంజయ్య సురేష్ కట్ట పద్మ జంగయ్య గ్రామపంచాయతీ ఎన్నికల గెలుపొంది సర్పంచ్ ఉప సర్పంచ్ వాడు మెంబర్ సభ్యులను ఉప్పల వెంకటేష్ వద్దకు వచ్చిన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సన్మానించడం జరిగింది. అనంతరం.మాడ్గుల్ మండలం నాగిల్ల గ్రామ

నూతనంగా గెలిచినా సర్పంచ్ పాలకూర్ల సంతోష రాజు గౌడ్ ని తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ రెడ్డి మాలతి కృష్ణ రెడ్డి గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ చేసిన – కీసర సంతోష్ రెడ్డి.



క్రైం కౌంటర్ న్యూస్ మోతే, డిసెంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతే మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కర్యాలయంలో మోతె మండల పరిధిలోని ఉన్న ప్రతీ గ్రామంలో ఉన్న చెరువులకు, చేప పిల్లల పంపిణీ చేసిన మోతె మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి .

ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవో అరుణ, ఏఈఓ రేష్మ , మరియు మత్య శాక అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల పెంపకందారులకు కొండంత అండగా తెలంగాణ ప్రభుత్వం.



గొర్రెల నట్టల మందును గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలి.

గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గొర్రెల నట్టల మందును గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గడ్డం మొగిలి ఇంటి వద్ద ప్రాంతీయ పశువైద్యశాల డాక్టర్ దుగ్యాల శేషగిరి బృందంచె గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను త్రాగించే కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంబించినారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో మొక్క నాటి పరిపాలన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నర్సరీలను పరిశీలించారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనమును పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, గొర్రెల పెంపకం దారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి నాలుగు దఫాలు జీవాల పెంపకం దారులు తమ జీవాలకు నట్టల వేస్తారు. కావున గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు డబ్బులకు మందులు కొని నష్టపోవద్దని ప్రభుత్వం అందించిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రైట్ అప్, విద్యార్థి శ్రావణ్ కుమార్ ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం.



మహాత్మా గాంధీ యూనివర్సిటీ సెటిల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైన కె ఆర్ ఆర్ కళాశాల విద్యార్థి డి. శ్రావణ్ కుమార్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో)కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ అటాన మస్ డిగ్రీ కళాశాల బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి డి. శ్రావణ్ కుమార్ సోమవారం మహాత్మా గాంధీ యూనివ ర్సిటీలో నిర్వహించిన అనుబంధ డిగ్రీ కళాశాలల క్రీడా పోటీలో భాగంగా షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యాడు. ఆయన యూనివర్సిటీ జట్టు తరపున 2026 సంవత్సరం జనవరి 3 నుంచి 6 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు లోని కేఎల్ యూనివర్సిటీలో నిర్వహించే ఇంటర్ యూనివర్సిటీల మెన్ టోర్నమెంట్లో పాల్గొంటారు. మంగళవారం కళాశాలలో షటిల్ బ్యాడ్మింటన్షటిల్ బ్యాడ్మింటన్ యూనివర్సిటీ జట్టుకు ఎంపికైన డి శ్రావణ్ కుమార్ ను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ చందా అప్పారావు, పిడి పి. ఫ్రాన్సిస్, అధ్యాపకులు శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. సైదిరెడ్డి, నాగిరెడ్డి, ఎస్ఎం రఫీ, వెంకటేశ్వర్ రెడ్డి, కేలోతు సైదులు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగాౌ అభివృద్ధే ఆశయంగా సర్పంచ్ రాచెర్ల రజిని ఉ మహేష్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా

(క్రైం కౌంటర్ )డిసెంబర్ 23కొమురం



భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ)

మండలంలోని అచ్చెల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా రాచెర్ల రజిని ఉ మహేష్ బాధ్యతలు స్వీకరించడంతో గ్రామంలో నూతన ఉత్సాహం, ఆశావహ వాతావరణం నెలకొంది. ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకత్వంగా గుర్తింపు పొందిన రజిని ఉ మహేష్, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నారు.

ప్రజల నమ్మకానికి ప్రతీకగా ప్రజా తీర్పు

ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు మన మాట వినే నాయకురాలు కావాలన్న అచ్చెల్లి ప్రజల ఆకాంక్షకు ప్రతిబింబంగా రాచెర్ల రజిని ఉ మహేష్ విజయం సాధించారు. సామాన్య కుటుంబ నేపథ్యం, ప్రజల సమస్యలపై అవగాహన, నిరంతరం గ్రామస్తులతో మమేకమయ్యే స్వభావం ఆమెకు ఈ విజయంలో బలమైన పునాదిగా నిలిచాయి.

అభివృద్దే లక్ష్యరౌ సేవే మార్గం

సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామాభివృద్ధిపై స్పష్టమైన దృష్టితో ముందుకెళ్లాలని రజినిఉ మహేష్ నిర్ణయించుకున్నారు. త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం అంతర్గత రహదారుల అభివృద్ధి,విద్యుత్ దీపాల సమస్యలు,డ్రైనేజీ, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు,ఇవన్నీ తన ప్రాధాన్య కార్యాచరణగా ప్రకటించారు.

ప్రజలతో కలిసౌ ప్రజల కోసమే

తన గెలుపు వ్యక్తిగత విజయమేమీ కాదని, ఇది అచ్చెల్లి ప్రజల విజయమని ఆమె పేర్కొన్నారు.గ్రామంలో ఏ సమస్య ఉన్నౌ సర్పంచ్ కార్యాలయం మీ ఇంటి తలుపులాగే తెరిచి ఉంటుంది”అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు.ప్రతి నిర్ణయం గ్రామసభలో చర్చించి, ప్రజల సమ్మతితోనే తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అచ్చెల్లి అభివృద్ధికి తొలి అడుగు

నూతన సర్పంచ్ రాచెర్ల రజిని ఉ మహేష్ నాయకత్వంలో అచ్చెల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి బాట పట్టనుందన్న విశ్వాసం గ్రామ ప్రజల్లో కనిపిస్తోంది.మార్పు సాధ్యమని, అభివృద్ధి అందరికీ అందాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ నాయకత్వం అచ్చెల్లికి కొత్త దిశానిర్దేశం చేయనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ఆశలు సర్పంచ్ సంకల్పం కలిసిఅచ్చెల్లి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందౌ

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో సర్కారు వైఫల్యం.





- రెండేళ్ళలో ప్రభుత్వం చేసింది శూన్యం.
- పాలకుల ప్రకటనలే తప్ప పరిష్కారం లేదు.
- జర్నలిస్టులకు అన్యాయం చేసే జీవోలెందుకు?
- అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడక.
- జీవోను వెంటనే సవరించాలి.
- కొత్త అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలి.
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, సూర్యాపేట. డిసెంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో ) జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిన మేలు శూన్యమని అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రెండేళ్ల తర్వాత ప్రభుత్వం ఆగమేఘాల మీద జారీ చేసిన అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడకగా ఉందని అన్నారు.అక్రెడిటేషన్ రూల్స్–2025‘ను ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 జర్నలిస్టులకు అన్యాయం చేసేదిగా ఉందని,జర్నలిస్టులకు అన్యాయం చేసే ఇలాంటి జీవోలెందుకని ప్రశ్నించారు. ఈ జీవోను వెంటనే సమీక్షించి సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో ద్వారా కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు జరుగుతుందని, మెజారిటీ జర్నలిస్టులకు, ముఖ్యంగా చిన్న పత్రికల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో ద్వారా ప్రభుత్వం చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239కు ఈ జీవోకు పెద్ద తేడా ఏమీ లేదని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న, మధ్య తరహా పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని, లేదంటే పూర్తిగా సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చ రెండేండ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. విభిన్న ప్రకటనలతో రెండేళ్లుగా జర్నలిస్టులను అయోమయానికి గురిచేశారని, కమిటీల పేరుతో సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేశారని అన్నారు. జర్నలిస్టులను మభ్యపెట్టేందుకు తప్పుడు ప్రకటనలు చేయడం సరైంది కాదని, ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించకపోవడం శోచనీయమని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే హామీ నుంచి తప్పించుకుంటున్నదని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం తగదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేపడతామని ఆయనహెచ్చరించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ,పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న జర్నలిస్టుల పెన్షన్ స్కీం, మన రాష్ట్రంలో అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలు మరింత చితికిపోతున్నాయని, అడ్వర్టయిజ్మెంట్లు లేక, రావాల్సిన బిల్లులు రాక పత్రికలు మనుగడ సాగించలేకపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల ఒకటో తేదీన రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట తాము ధర్నా చేయడం వల్ల ఆగమేఘాల మీద అక్రెడిటేషన్ల జీవో జారీ చేసిందని, మిగతా సమస్యలపై ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. ఫెడరేషన్ జిల్లా మాజీ కార్యదర్శి పాల్వాయి జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అడ్ హాక్ కమిటీ ఏర్పాటుతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అడ్ హాక్ కమిటీ ఏర్పడింది. కమిటీ అధ్యక్షుడిగా పాల్వాయి జానయ్య , కో–కన్వీనర్లుగా ముషం హరి, లింగాల సాయి, శ్రీరాముల కృష్ణ, దోరేపల్లి శ్రీనివాస్, తాందారుపల్లి శ్రీనివాస్, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్ (ప్రభు), ఒగ్గు సోమన్న, కొంగల సతీష్, షేక్ నజీర్, వంగాల వెంకన్న తదితరులు నియమితులయ్యారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభలు జరుగుతాయని ఫెడరేషన వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు.

## దాసర్లపల్లి నుండి అక్రమ ఇసుక రవాణా తక్షణమే అరికట్టాలి... గ్రామస్తుల డిమాండ్...

- సంబంధిత అధికారుల మౌనం వెనుకల ఆంతర్యం ఏమిటో..?
- కనీసం ముఖ్యమంత్రి అయిన స్పందించాలి అని గ్రామస్తులు ఆవేదన....

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి అచ్చంపేట: – నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామంలో దుందుభి వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. పర్మిషన్ ఉందంటూ పొలంలో కాకుండా పక్కనున్న వాగు నుండి అక్రమంగా ఇస్తార రవాణా తోడేస్తున్న తోడేళ్లు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందన లేదు రాత్రి పగలు తేడా లేకుండా ఏదేక్షగా హైదరాబాద్ మహబూబ్ నగర్ .జడ్చర్ల. షాద్నగర్. కల్వకుర్తి నాగర్ కర్నూల్. తదితర ప్రాంతాలకు రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా ఇసుకను టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. కొందరైతే ఏకంగా ఎడ్ల బండి కట్టి డంపు చేసుకొని ఆ తర్వాత గోరి నుండి టిప్పర్లకు లోడ్ చేసి అక్రమంగా రవాణా చేస్తున్నారు ఇసుకను. ఎవరన్నా వారి వద్దకు వెళ్లిన వారిని ప్రశ్నించిన మాకు ఎమ్మెల్యేల సపోర్ట్ ఉంది కలెక్టర్ .ఎస్పీ తో మాట్లాడుకున్నాము. స్వయాన సీఎం పేరే చెప్తున్నారు . మరి అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్ట ఎవరు వేస్తారు అనే అంశం ప్రశ్నగా మిగిలింది. మరి కొందరు అయితే మా వద్ద పర్మిషన్లు ఉన్నాయి కానీ పర్మిషన్ ఒక బండికి ఉంటే మిగతా నాలుగు బండ్లు అదనంగా నడుపుతూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. దీనికి తోడు మీకేం కావాలో చెప్పండి అని సంప్రదింపులు చేస్తూ బేరం కుదుర్చుకుంటారు.వారి వద్దకు వెళ్లాలన్నా ఆపాలన్న ధైర్యం ఎవరికి సరిపోవడం లేదు. ఏది ఏమైనా నాగర్ కర్నూల్ జిల్లా సొంతం సీఎం ఇలా కాలో ఇలా ఎమ్మెల్యేల పేర్లు అధికారుల పేర్లు సాక్షాత్తు ముఖ్యమంత్రి పేర్లు చెప్పుకొని అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. అనే విషయం కథనాలలో వచ్చినా కూడా స్పందన లేదు. ఏది ఏమైనా దీనిపై ప్రత్యేకం కమిటీ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న దళారులపై చట్టపరంగా ముందుకు వెళితే బాగుంటుంది అని గ్రామస్తులు పేర్కొన్నారు. మంగళవారం నాడు దాసర్లపల్లి గ్రామస్తులు ఉప్పునుంతల ఎమ్మార్వో ను కలిసి వినతి పత్రం అందించారు అక్రమంగా జరుగుతున్న ఇసుక అక్రమార్కుల ఆగడాలను అరికట్టాలి అని లెటర్ లో పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా వల్ల రైతులకు మరియు. దుందుభి వాగు ప్రాంతంలోని అనేక గ్రామాలకు సహజ నీటి వనరులు ఇది వ్యవసాయం పశువులు వినియోగానికి అవసరమైన నీటిని అందిస్తుంది. అందుకోసమే అక్రమ ఇసుక ను తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమంగా ఇసుక రవాణా తక్షణమే అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి పేరు ఎమ్మెల్యేల పేర్లు అధికారుల పేర్లు చెప్పుకుంటున్న ఇలాంటి తోడేళ్లపై చర్య తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో దాసర్లపల్లి గ్రామ సర్పంచ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# క్రికెట్ అభిమానులకు బ్యాడ్‌న్యూస్..



విజయ్ హజారే ట్రోఫీలో టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లి ఆడుతుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. బెంగళూరు వేదికగా ఢిల్లీ, ఆంధ్ర తలపడుతున్న మ్యాచ్‌లో కోహ్లి ఆడనున్నాడు. అయితే క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా చిన్నస్వామి స్టేడియంలో ప్రేక్షకులను అనుమతించే ప్రతిపాదనను కర్ణాటక ప్రభుత్వం తిరస్కరించింది. కర్ణాటక క్రికెట్ అసోషియేషన్ చేసిన రిక్వెస్ట్‌తో.. సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఒకవేళ అనుమతి రాకపోతే ప్రేక్షకులు లేకుండానే మ్యాచ్ నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో చివరగా 2010లో కనిపించాడు. ఇన్నాళ్లకు మళ్లీ ప్రతిష్టాత్మక డొమెస్టిక్ టోర్నమెంట్‌లో కోహ్లి ఆడుతుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కోహ్లి ఆట చూసేందుకు అభిమానులు ఎదురుచూస్తున్నారు. డిసెంబరు 24 నుంచి ప్రారంభం కానున్న 2025-26 విజయ్ హజారే ట్రోఫీలో.. షెడ్యూల్ ప్రకారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆంధ్ర, ఢిల్లీ తొలి మ్యాచ్ ఆడనున్నాయి. ఢిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న కోహ్లి ఇప్పటికే బెంగళూరుకు వచ్చాడు. ఈ నేపథ్యంలో కోహ్లి ఆటను అభిమానులు నేరుగా చూడకపోవచ్చనే వార్తలు వస్తున్నాయి. విజయ్ హజారే ట్రోఫీ ఫస్ట్ మ్యాచ్ బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించాలని కర్ణాటక క్రికెట్ అసోషియేషన్ భావించింది. అందులో భాగంగా రెండు స్టాండ్‌లు తెరిచి 2,000 నుంచి 3,000 మంది అభిమానులను లోపలికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అయితే ఈ ప్రతిపాదనను కర్ణాటక ప్రభుత్వం తిరస్కరించింది. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని, పలు భద్రతా కారణాలు పేర్కొంటూ అనుమతి నిరాకరించింది.కాగా, ప్లేక్షకులను అనుమతించాలని కెసీఏ ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసింది. దీంతో సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి.. గ్రేటర్ బెంగళూరు అథారిటీ (జీబీఏ) కమిషనర్ నేతృత్వంలో ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బెంగళూరు పోలీసు కమిషనర్, అగ్నిమాపక, అత్యవసర శాఖలు, ఆరోగ్య విభాగాల సభ్యులతో కూడిన ఈ కమిటీ.. చిన్నస్వామి స్టేడియాన్ని పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి అందించనుంది. దాని ఆధారంగా ప్రేక్షకులను అనుమతించాలా వద్దా అనే విషయంపై కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. అయితే ప్రభుత్వం స్టేడియంలోకి ప్రేక్షకులను అనుమతించే అవకాశం లేదనే వార్తలు వస్తున్నాయి. ఒకవేళ అనుమతి రాకపోతే.. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను బ్యాకప్ వేదికగా పెట్టినట్లు.. అక్కడే ప్రేక్షుకులు లేకుండానే మ్యాచ్ నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాదాపు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఈ ఏడాది ఐపీఎల్ టైటిల్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆర్సీబీ విన్నింగ్ సెలెబ్రేషన్స్‌ను చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించిన సమయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందారు. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలన సృష్టించింది. అప్పటినుంచి ఈ స్టేడియంలో ఎలాంటి మ్యాచ్‌లు నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో అలాంటి ఘటన మళ్లీ జరగకుండా కర్ణాటక ప్రభుత్వం జాగ్రత్త పడుతోంది. కాగా ఢిల్లీ జట్టుకు కోహ్లి, పంత్, ఇషాంత్ శర్మ, నవ్‌దీప్ సైనీ వంటి స్టార్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# జైపూర్‌లో అడుగుపెట్టిన రోహిత్ శర్మ..



టీమిండియా స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ దేశవాళీ క్రికెట్‌లో అభిమానులను అలరించడానికి సిద్ధమయ్యాడు. విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరఫున తొలి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉన్నాడు. డిసెంబర్ 24, 26 తేదీల్లో సిక్కిం, ఉత్తరాఖండ్‌తో జరిగే మ్యాచ్‌లకు జైపూర్‌లో రోహిత్, శార్దూల్ ఠాకూర్ అడుగుపెట్టారు. ఈ మ్యాచ్‌లు రోహిత్‌కు అంతర్జాతీయ షెడ్యూల్‌కు ముందు మంచి ప్రాక్టీస్‌ను అందిస్తాయి. జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు రోహిత్ శర్మకు ప్రాక్టీస్ మ్యాచ్‌లా ఉపయోగపడుతుంది. టీమిండియా స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ దేశవాళీ క్రికెట్‌లో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ముంబై జట్టు తరఫున తొలి రెండు లీగ్ మ్యాచ్‌లకు రోహిత్ ఎంపికకు అందుబాటులో ఉన్నాడు. ముంబై జట్టు తమ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ని డిసెంబర్ 24న సిక్కిం, డిసెంబర్ 26న ఉత్తరాఖండ్‌తో ఆడనుంది. ఈ రెండు మ్యాచ్‌లకు వేదికగా జైపూర్ ఉండనుంది. దాంతో రోహిత్ శర్మ, ముంబై జట్టు కెప్టెన్ శార్ధూల్ ఠాకూర్ కలిసి ఇవాళ జైపూర్‌లో అడుగుపెట్టారు. తొలి రెండు మ్యాచ్‌లకు హిట్ మ్యాన్ అందుబాటులో ఉండనుండటంతో ప్రేక్షకులు కూడా చాలా ఆసక్తిగా ఉన్నారు. ఎంట్రీ ఉచితం కావడంతో రోహిత్ శర్మను చూసేందుకు స్టేడియం నిండిపోయే అవకాశం కూడా ఉంది.విజయ్ హజారే ట్రోఫీ సీజన్ ప్రారంభంలోనే రోహిత్ శర్మ చేరిక ముంబై జట్టుకు భారీ బలంగా మారనుంది. ముఖ్యంగా టాప్ ఆర్డర్‌లో స్థిరత్వం తీసుకురావడంతో పాటు, మిగతా బ్యాటింగ్ లైనప్‌కు స్పష్టమైన దిశను అందించనుంది. ఇదే సమయంలో, జనవరిలో ప్రారంభం కానున్న టీమిండియా అంతర్జాతీయ షెడ్యూల్‌కు ముందు రోహిత్‌కు మ్యాచ్ ప్రాక్టీస్ లభించే అవకాశం కూడా ఉంది. ప్రారంభంలో ముంబై సెలెక్టర్లు తొలి దశలో యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని భావించినట్లు సమాచారం. అయితే తాజా పరిస్థితుల్లో, రోహిత్‌ను మొదటి నుంచే ఆడించాలనే దిశగా ఆలోచనలు మారినట్లు తెలుస్తోంది. తొలి రెండు మ్యాచ్‌ల కోసం ప్రకటించిన ముంబై జట్టులో శార్దూల్ ఠాకూర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, రోహిత్ శర్మ పేరు కూడా జట్టులో ఉంది. ఎలైట్ గ్రూప్ సీ మ్యాచ్‌లు సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం సహా జైపూర్‌లోని వివిధ మైదానాల్లో జరగనున్నాయి.విజయ్ హజారే ట్రోఫీ గ్రూప్ దశ ఎప్పుడూ సవాల్‌తో కూడుకున్నదే. వరుస మ్యాచ్‌లు ఉండటంతో ఒక్క మ్యాచ్ ఓడినా అర్హత అవకాశాలను క్లిష్టంగా మారుస్తుంది. మరోవైపు, ముంబై జట్టు సీనియర్ ఆటగాళ్ల లభ్యత కూడా దశలవారీగా ఉండనుంది. జనవరి 6, 8 తేదీల్లో జరిగే చివరి రెండు లీగ్ మ్యాచ్‌లకు సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఎంసీఏ అధికార వర్గాలు తెలిపాయి. ఆ మ్యాచ్‌లు హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ జట్లపై జరగనున్నాయి.రోహిత్ శర్మ జనవరి 11 నుంచి ప్రారంభమయ్యే న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందే ఈ మ్యాచ్‌లతో ముగియనుంది. జనవరి 14, 18 తేదీల్లో కూడా వన్డేలు ఉన్నాయి. కాబట్టి ఈ రెండు దేశవాళీ మ్యాచ్‌లు రోహిత్‌కు మాత్రమే కాకుండా ముంబై జట్టుకు కూడా ఆరంభంలోనే మైలేజ్ అందించే అవకాశంగా మారనున్నాయి.



# వరల్డ్ నంబర్ వన్ బౌలర్‌గా దీప్తి శర్మ..



టీమిండియా ఆల్ రౌండర్ దీప్తి శర్మ అరుదైన ఘనత సాధించి. తొలిసారిగా ఐసీసీ మహిళల టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఇక వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ వన్డే బ్యాటర్లలో మళ్ళీ నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో ఇప్పటివరకు మొదటి ప్లేస్‌లో ఉన్న స్మృతి మంధాన రెండో స్థానానికి పడిపోయింది. కాగా, జెమిమా రోడ్రిగ్స్ టాప్-10లోకి చేరింది. మహిళల టీమ్ ర్యాంకింగ్స్‌లో టీ20, వన్డేల్లో.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్ వరుసగా టాప్-3లో ఉన్నాయి. టీమిండియా ఆల్ రౌండర్ దీప్తి శర్మ అరుదైన ఘనత సాధించింది. తన కెరీర్‌లో తొలిసారిగా ఐసీసీ మహిళల టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. ఇక దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ వన్డే బ్యాటర్లలో నంబర్ 1 స్థానాన్ని తిరిగి పొందింది. కాగా, ఇటీవల విశాఖపట్నంలో శ్రీలంకతో జరిగిన తొలి టీ20లో.. నాలుగు ఓవర్లలో 20 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసింది. దీంతో దీప్తి ఐదు రేటింగ్ పాయింట్లు సంపాదించి.. ఆగస్టు నుంచి అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా ప్లేయర్ అన్నాబెల్ సదర్లాండ్‌ను అధిగమించింది. ప్రస్తుతం ఒక పాయింట్‌తో అగ్రస్థానంలో ఉంది. తాజాగా అప్డేట్ చేసిన ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ట్ బ్యాటర్ స్మృతి మంధానకు నిరాశ ఎదురైంది. మొదటి స్థానం నుంచి రెండో ప్లేస్‌కు పడిపోయింది. స్వదేశంలో ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్ తర్వాత దక్షిణాఫ్రికా కెప్టెన్ వోల్వార్డ్ తిరిగి అగ్రస్థానానికి చేరుకుంది. చివరి రెండు మ్యాచ్‌లలో సెంచరీలు బాదింది. దీంతో దక్షిణాఫ్రికా 3-0తో సిరీస్ క్లీన్ స్వీప్ చేసింది. ఈ పరుగుల పరంపర ప్రోటీస్ కెప్టెన్‌ను టాప్ రేటింగ్‌కు తీసుకెళ్లింది. దీంతో మంధాన రెండో స్థానానికి పడిపోయింది.కాగా, శ్రీలంకతో జరిగిన మ్యాచ్ తర్వాత అరుంధతి రెడ్డి ఐదు స్థానాలు ఎగబాకి 36వ స్థానానికి చేరుకుంది. ఇక టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో.. ఐదు స్థానాలు ఎగబాకి 9వ స్థానానికి చేరింది.శ్రీలంకపై ఆమె అజేయ అర్ధ సెంచరీ చేసింది. కాగా, టీ20 బ్యాటర్లో స్మృతి మంధాన మూడవ స్థానంలో ఉంది. ఇక షఫాలి వర్మ10వ ప్లేస్‌లో ఉంది. మరోవైపు, దక్షిణాఫ్రికాకు చెందిన సునే లూయస్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడు స్థానాలు ఎగబాకి 34వ స్థానానికి చేరుకుంది. వన్డే ఆల్ రౌండర్లలో 11 స్థానాలు ఎగబాకి 22వ స్థానానికి చేరుకుంది. ఇక దక్షిణాఫ్రికాతో సిరీస్ కోల్పోయినా.. ఐర్లాండ్ ప్లేయర్ అర్లీన్ కెల్లీ.. వన్డే బౌలింగ్ ర్యాంకింగ్‌లో ఐదు స్థానాలు ఎగబాకి 27వ స్థానానికి చేరుకుంది. బ్యాటర్లు గాబీ లూయిస్, అమీ హంటర్ వరుసగా 18వ, 28వ స్థానానికి చేరుకున్నారు.కాగా, మహిళల టీమ్ ర్యాకింగ్స్‌లో.. ప్రస్తుతం వన్డే, టీ20ల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్ వరుసగా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇక వన్డేల్లో న్యూజిలాండ్ నాలుగో స్థానంలో ఉండగా.. టీ20ల్లో సౌతాఫ్రికా నాలుగో స్థానంలో నిలిచింది. మొత్తంగా ఈ ఐదేశాలు టాప్-5లో నిలిచాయి.

# ఐసీసీ ప్రీమియర్ స్పాన్సర్‌గా హ్యుందాయ్..



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ), హ్యుందాయ్ మోటార్ కంపెనీ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఐసీసీ ఛైర్మన్ జై షా సమక్షంలో ఈ డీల్ కుదిరింది. దీంతో 2026- 2027 వరకు ఐసీసీ ఈవెంట్లకు ప్రీమియర్ పార్టనర్‌గా హ్యుందాయ్ వ్యవహరించనుంది. ఈ డీల్ ద్వారా ఐసీసీ టోర్నమెంట్లలో హ్యుందాయ్ కంపెనీకి ప్రత్యేక హక్కులు లభిస్తాయి. మ్యాచ్‌లో వాహనాలను ప్రదర్శించొచ్చు. డిజిటల్ క్యాంపెయిన్లు చేయొచ్చు. ఈ డీల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా 2 బిలియన్ల మంది ప్రేక్షకులకు తమ బ్రాండ్‌ను చేర్చే అవకాశం హ్యుందాయ్‌కు లభించింది. హ్యుందాయ్ మోటార్ కంపెనీని తమ ప్రీమియర్ పార్టనర్‌గా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రకటించింది. దీంతో 2026 నుంచి 2027 వరకు ఐసీసీ ఈవెంట్లకు ప్రీమియర్ పార్టనర్‌గా హ్యుందాయ్ మోటార్ కంపెనీ ఉండనుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ డీల్ కుదిరింది. ఈ కార్యక్రమానికి ఐసీసీ ఛైర్మన్ జై షా, ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా, హ్యుందాయ్ మోటార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ డిజిగ్నేట్ తరుణ్ గార్గ్ పాల్గొన్నారు. తాజా ఒప్పందంతో ఐసీసీకి ఉన్న నాలుగు ప్రీమియర్‌లో ఒకటిగా నిలిచింది హ్యుందాయ్. కాగా, ఐసీసీ ఇటీవల ఏబీ ఇన్‌బెవ్, శోభా రియాల్టీ, యూనిలీవర్, గూగుల్ వంటి బ్రాండ్‌లను స్పాన్సర్ల జాబితాలో చేర్చుకుంది. ప్రీమియర్ పార్టనర్‌గా ఐసీసీ ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో (మహిళలు, పురుషులు).. హ్యుందాయ్‌కి ప్రత్యేకమైన హక్కులు వస్తాయి. అంటే కాయిన్ టాస్, ఎక్స్‌టెన్సివ్ ఇన్ స్టేడియం బ్రాండింగ్, ప్రీమియం ఫ్యాన్ ఎంగేజ్‌మెంట్ అవకాశాలు వస్తాయి. అంతేకాకుండా ఇంటరాక్టివ్ ఫ్యాన్ జోన్స్ ఏర్పాటు చేసుకోవచ్చు. స్టేడియంలో ప్రేక్షకుల ముందు వాహనాలను ప్రదర్శించొచ్చు. అంతేకాకుండా డిజిటల్ ఎంగేజ్‌మెంట్ క్యాంపేయిన్స్ కూడా చేయొచ్చు. ఈ డీల్ కాలంలో ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026, పురుషుల వరల్డ్ కప్ 2027 సహా ఆరు ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లు జరగనుండటం గమనార్హం. వీటిని ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2 బిలియన్ల మంది ప్లేక్షులు వీక్షిస్తారని అంచనా. అంటే.. ఇంత మంది దగ్గరకు హ్యుందాయ్ తమ బ్రాండ్‌ను తీసుకెళ్లవచ్చు. కాగా, ఇలాంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలతో పని చేయాలనే తమ లక్ష్యంలో భాగంగానే ఈ డీల్ కుదిరిందని ఐసీసీ ప్రకటించింది. ఈ డీల్‌ను ఐసీసీ ఛైర్మన్ జై షా స్వాగతించారు. గ్లోబల్ బ్రాండ్ అయిన హ్యుందాయ్ చాలా కాలంగా క్రీడలను ప్రోత్సహిస్తోందని.. ఇప్పుడు మా ఇద్దరి సామర్థ్యాలను కలిపి రాబోయే ఈవెంట్లను నిర్వహిస్తామన్నారు. ఇలా ఐసీసీతో భాగస్వామ్యం చేసుకోవడం, ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్లకు పైగా అభిమానులతో కనెక్ట్ అవ్వడం.. తమకు గౌరవంగా ఉందని హ్యుందాయ్ మోటార్ కంపెనీ ప్రెసిడెంట్, సీఈఓ జోస్ మునోజ్ అన్నారు.మరోవైపు, ఐసీసీ స్పాన్సర్‌షిప్స్ టైర్స్ వారీగా ఉంటాయి. టాప్ టైర్, సెకండ్ టైర్, కేటగిరీ పార్టనర్లు, అఫీషియల్ స్పాన్సర్లు ఉంటారు. టాప్ టైర్‌లో హ్యుందాయ్, ఎమిరేట్స్, అరాంకో, డీపీ వరల్డ్ ఉన్నాయి. ఇక రెండో టైర్‌లో కోకాకోలా (థమ్స్అప్, స్ప్రైట్ కూడా), ఏబీ ఇన్‌బెవ్ (ముఖ్యంగా బడ్‌వైజర్), గూగుల్, యూనిలీవర్, శోభా రియాల్టీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఉన్నాయి. అంతేకాకుండా ఫ్యాన్‌క్రేజ్, నియర్, రాయల్ స్టాగ్‌కూడా ఐసీసీ స్పాన్సర్ల జాబితాలో ఉన్నాయి.





## 'ది రాజా సాబ్' రన్‌టైమ్ లాక్...




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ఎంటర్‌టైనర్ జనవరి 9న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్దికుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన పాటలు, ట్రైలర్‌కు మంచి స్పందన లభించగా, ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ కూడా బలంగా సాగుతున్నాయి. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుని యు/ఏ సర్టిఫికెట్ పొందింది. సినిమా మొత్తం నిడివి 183 నిమిషాలుగా లాక్ కావడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ' ది రాజా సాబ్ 'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. టాలీవుడ్‌లో కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు ప్రత్యేక గుర్తింపు ఉన్న దర్శకుడు మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పూర్తిగా ఎంటర్‌టైన్మెంట్ జోనర్‌లో రూపొందుతోంది. భారీ యాక్షన్, పీరియాడిక్ కథల తర్వాత ప్రభాస్‌ను ఫుల్ లెంగ్త్ ఫన్, రొమాంటిక్ టచ్ ఉన్న పాత్రలో చూడబోతున్నారన్న కారణంతో అభిమానుల్లో ఉత్సాహం ఉరకలెత్తుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్‌కు జంటగా నిధి అగర్వాల్ , మాళవికా మోహనన్, రిద్దికుమార్ నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో జనవరి 9న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే పలు కారణాల వల్ల వాయిదా పడిన 'ది రాజా సాబ్' ఇప్పుడు విడుదలకు దగ్గరపడటంతో ప్రమోషన్స్ వేగం పుంజుకున్నాయి. ఇటీవల విడుదలైన డ్యూయెట్ సాంగ్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రభాస్ మాస్ లుక్, స్టైలిష్ ప్రెజెన్స్‌తో పాటు పాటలోని కలర్‌ఫుల్ విజువల్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. తమన్ అందించిన మ్యూజిక్ ఈ పాటకు ప్రధాన బలంగా నిలిచింది. సోషల్ మీడియాలో ఈ సాంగ్ రీల్స్, షార్ట్ వీడియోలు విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సినిమాపై హైప్‌ను మరింత పెంచగా, త్వరలోనే మరో ట్రైలర్ కూడా రిలీజ్ చేయనున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఈ అప్‌డేట్స్‌తో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మరోవైపు ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'ది రాజా సాబ్'కు మంచి రెస్పాన్స్ కనిపిస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైన ప్రాంతాల్లో టికెట్లకు డిమాండ్ బాగా పెరుగుతోంది. ముఖ్యంగా ప్రభాస్‌కు ఉన్న గ్లోబల్ ఫ్యాన్‌బేస్ కారణంగా యూఎస్, యూకే, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో తొలిరోజే మంచి కలెక్షన్లు వస్తాయనే అంచనాలు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. గత సినిమాల అనుభవంతో ఈసారి ప్రభాస్‌ను ఫుల్ ఎంటర్‌టైనర్‌లో చూడాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో బలంగా కనిపిస్తోంది. ప్రమోషనల్ ఈవెంట్స్, ఇంటర్వ్యూలతో మేకర్స్ సినిమాపై బజ్‌ను నిలబెట్టడంలో విజయవంతమవుతున్నారు. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. 'ది రాజా సాబ్' సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యు/ఏ సర్టిఫికెట్ ఇచ్చినట్లు సమాచారం. కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని తెరకెక్కించిన ఈ సినిమాకు ఈ సర్టిఫికెట్ రావడం మేకర్స్‌కు కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు. అలాగే సినిమా రన్‌టైమ్ 183 నిమిషాలుగా ఉండనున్నట్లు సమాచారం. అంటే దాదాపు మూడు గంటల పాటు ఫుల్ ఎంటర్‌టైన్మెంట్ అందించేందుకు సినిమా సిద్ధంగా ఉందన్నమాట. మొత్తంగా చూస్తే పాన్ ఇండియా రేంజ్‌లో భారీ అంచనాల మధ్య విడుదలకు సిద్ధమవుతున్న 'ది రాజా సాబ్' ప్రభాస్ కెరీర్‌లో మరో కీలక చిత్రంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫన్, రొమాన్స్, కమర్షియల్ అంశాల మేళవింపుతో తెరకెక్కిన ఈ సినిమా జనవరి 9న థియేటర్లలో ఎలాంటి ఫలితం అందుకుంటుందో చూడాలి.

## 'రౌడీ జనార్ధన' టైటిల్ గ్లింప్స్




విజయ్ దేవరకొండ, కీర్తి సురేష్ జంటగా నటిస్తున్న సినిమా 'రౌడీ జనార్ధన'. రవికిరణ్ కోలా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో దిల్ రాజు – శిరీష్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ తో పాటుగా రౌడీ బాయ్ ఫస్ట్ లుక్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఇది గాయపడిన ఒక వ్యక్తి బయోపిక్ అని పేర్కొన్నారు. ఇందులో విజయ్ దేవరకొండ ఊర మాస్ అవతార్‌లో ఆకట్టుకున్నారు. విజయ్ దేవరకొండ హీరోగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దిల్ రాజు బ్యానర్ లో ాఎజ59 అనే వర్కింగ్ టైటిల్ తో రూపొందుతున్న ఈ చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తోంది. దీనికి 'రౌడీ జనార్ధన' అనే టైటిల్ పెడుతున్నట్లుగా దిల్ రాజు అప్పుడెప్పుడో లీక్ చేశారు. ఇదే పేరును అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం తాజాగా టైటిల్ గ్లింప్స్‌ను రిలీజ్ చేసింది. దీని కోసం మేకర్స్ హైదరాబాద్ లో ఈవెంట్ నిర్వహించారు."బండెడు అన్నం తిని గుండెడు రక్తం తాగే రాక్షసుడి గురించి ఎప్పుడన్నా విన్నారా.. నేను చూశాను. కొమ్ములతో వాడి కథను వాడే రాసుకున్నోడు. కన్నీళ్లను నెత్తురుగా ఒంటికి పూసుకున్నోడు. సావు కళ్లముందుకొచ్చి నిలబడితే.. కత్తె లేచి కలబడినోడు కనబడ్డాడు నాలోపల" అంటూ విజయ్ దేవరకొండ పవర్ ఫుల్ వాయిస్ ఓవర్ తో ప్రారంభమైన ఈ గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రెండు నిమిషాలకు పైగా నిడివితో రూపొందించిన ఈ వీడియోలో జనార్ధన క్యారెక్టర్ ఏంటనేది పరిచయం చేశారు. "కొమ్ములు తిరిగిన రాక్షసులు, రక్తానికి మరిగిన రౌడీలు మాకాడా ఉన్నారు" అని అంటే.. "కళింగపట్నంలో ఇంటిలో లలిలి కొడుకు నేను రౌడీని అని చెప్పుకొని తిరుగుతాడు. కానీ ఇంటి పేరునే రౌడీగా మార్చుకున్నాడు ఒక్కడే ఉన్నాడు.. వాడే జనార్ధన.. రౌడీ జనార్ధన" అంటూ విజయ్ దేవరకొండ రౌడీ మూకలను ఊచకోత కోయడానికి బరిలోకి దిగడాన్ని ఈ వీడియోలో చూపించారు.రౌడీ జనార్ధనకు ఒక చేదు బాల్యం ఉన్నట్లు టైటిల్ గ్లింప్స్ లో హింట్ ఇచ్చారు. అంతేకాదు అతని సంకెళ్లు తెంచడానికి చిన్నతనం నుంచే ఒక అమ్మాయి తోడుగా నిలిచినట్లు కూడా చూపించారు. జనార్ధన రౌడీగా మారడానికి ప్రేరేపించిన అంశాలేంటి? అతను ఎందుకు ఇలాంటి విధ్వంసానికి పాల్పడ్డాడనేది ఆసక్తికరం. ఇది గాయపడిన వ్యక్తి జీవిత చరిత్ర అని విజయ్ దేవరకొండ పోస్ట్ చేయడాన్ని బట్టి చూస్తే.. రౌడీ జనార్ధన వెనుక పెద్ద కథే ఉన్నట్లు అర్థమవుతోంది.

## నాని సినిమాను ఆ స్టార్ హీరోయిన్ రిజెక్ట్ చేసిందా?



నేచురల్ స్టార్ నాని కెరీర్‌లో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న చిత్రం 'ది ప్యారడైజ్'పై అంచనాలు భారీగా ఉన్నాయి. 'దసరా' తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో వస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 1980ల సికింద్రాబాద్ నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మొదట జాన్వీ కపూర్‌ను సంప్రదించగా, రామ్ చరణ్ 'పెద్ది' సినిమా డేట్స్ క్లాష్ కారణంగా ఆమె తప్పుకున్నట్లు సమాచారం. ఆమె స్థానంలో కాయదు లోహర్‌ను ఫైనల్ చేసినట్టు టాక్. ఇటీవల రిలీజ్ వాయిదా రూమర్స్‌పై మేకర్స్ స్పందిస్తూ, సినిమా 2026 మార్చి 26ననే విడుదల అవుతుందని స్పష్టం చేశారు. నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నాడు. కమర్షియల్ ఫార్ములాలకు పరిమితం కాకుండా, కథా ప్రాధాన్యం ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకుల్లో గట్టి నమ్మకాన్ని సంపాదించాడు. 'ఈగ' వంటి ప్రయోగాత్మక చిత్రం నుంచి 'జెర్సీ', 'శ్యామ్ సింగ రాయ్', 'దసరా' లాంటి బలమైన కథల వరకు నాని చేసిన ప్రయాణం ఆయనను కంటెంట్ హీరోగా నిలిపింది. ప్రతి సినిమా విషయంలోనూ కొత్తదనం చూపిస్తూ తన నటనతో కథను మోసుకెళ్లగల హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అలాంటి నాని కెరీర్‌లో మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న సినిమా ' ది ప్యారడైజ్ '. దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో 'దసరా' తర్వాత వస్తున్న ఈ సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ప్యారడైజ్' నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రంగా సమాచారం. 1980వ దశకంలో సికింద్రాబాద్ మురికివాడల నేపథ్యంలో సాగే ఈ రా అండ్ రస్టిక్ పీరియాడిక్ డ్రామాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా'తో మాస్ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకున్న నానిఉఓదెల ఈసారి మరింత గ్రాండ్ స్కేల్‌లో సినిమాను రూపొందిస్తోంది. ఈ సినిమాను ఏకంగా 8 భాషల్లో విడుదల మేకర్స్ ప్లాన్ చేయడం విశేషం. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు బెంగాలీ, ఇంగ్లీష్, భాషల్లో కూడా ఈ చిత్రం విడుదల కానుండటంతో ఇది పాన్ ఇండియా మాత్రమే కాకుండా అంతర్జాతీయ ప్రేక్షకులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎంపిక విషయంలో ఆసక్తికరమైన చోటు చేసుకున్నాయి. మొదటగా నాని సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా తీసుకోవాలని చిత్ర బృందం భావించినట్లు సమాచారం. జాన్వీ నాని కాంబినేషన్‌కు మంచి క్రేజ్ ఉంటుందని మేకర్స్ అంచనా వేశారు. అయితే, కొన్ని కారణాల వల్ల జాన్వీ ఈ ప్రాజెక్ట్‌ను సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్‌తో ఆమె ఫుల్ బిజీగా ఉండటం, రెండు సినిమాల డేట్స్ క్లాష్ కావడమే దీనికి ప్రధాన కారణమని టాక్.

## పవన్ కళ్యాణ్, జూ.ఎన్టీఆర్ పిటిషన్లు..




టాలీవుడ్ స్టార్ హీరోలు జూనియర్ ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్ తమ పేర్లు, ఫోటోలను అనుమతి లేకుండా వాడుకుంటున్నారని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, మార్ఫింగ్ ఫోటోలు, పరువు నష్టం కలిగించే కంటెంట్‌పై చర్యలు తీసుకోవాలని వారు న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్లపై సోమవారం న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జరీ చేసింది. డిస్క్లైమర్‌లు తప్పనిసరి చేయాలని సూచించింది. సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్, ఈఉకామర్స్ వెబ్‌సైట్లలో తమ పేర్లు, ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాడటం వల్ల వ్యక్తిగత హక్కులకు భంగం కలుగుతోందని పేర్కొంటూ ఇటీవల కాలంలో పలువురు సినీ సెలబ్రిటీలు కోర్టులను ఆశ్రయించారు. వారిలో టాలీవుడ్ హీరో జూనియర్ ఎన్టీఆర్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఉన్నారు. వీరిద్దరూ తమ హక్కులను కాపాడాలంటూ వీరిద్దరూ ఢిల్లీ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై సోమవారం విచారణ జరిగింది.పవన్ కళ్యాణ్, జూ.ఎన్టీఆర్ పిటిషన్లపై జస్టిస్ మన్‌ప్రీత్ ప్రీతమ్ సింగ్ అరోడా విచారణ నిర్వహించారు. హీరోలిద్దరి తరపున న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. తమ క్లయింట్స్ పై సోషల్ మీడియాలో కొంతమంది తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని, మార్ఫింగ్ చేసిన చిత్రాలు, పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను పోస్టు చేస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సెలబ్రిటీల పేర్లు, ఫొటోలు వాణిజ్య ప్రయోజనాల కోసం కూడా దుర్వినియోగం అవుతున్నాయని తెలిపారు. అందువల్ల ఈఉకామర్స్ వెబ్‌సైట్లలో ఉన్న అభ్యంతరకర కంటెంట్‌ను తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై ప్రతివాద సంస్థల న్యాయవాదులు స్పందిస్తూ.. కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఇప్పటికే వివాదాస్పద లింక్‌లను తొలగించినట్లు తెలిపారు. అయితే న్యాయమూర్తి స్పందిస్తూ.. ఏదైనా కంటెంట్‌ను తొలగించే ముందు, ఆ పోస్టులు చేసిన వినియోగదారుల వాదనలు కూడా వినాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అలాగే అభిమానులు చేసే పోస్టులకు 'డిస్క్లైమర్' తప్పనిసరిగా ఉండేలా ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలు చర్యలు తీసుకోవాలని సూచించారు. సెలబ్రిటీల వ్యక్తిగత హక్కులను ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాల గురించి గూగుల్ తమ వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాలని, ఆ తరువాత కూడా నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత ఖాతాలను సస్పెండ్ చేయాలని కోర్టు పేర్కొంది. ప్రస్తుతం పిటిషన్లలో ప్రస్తావించిన అభ్యంతరకర పోస్టులకు సంబంధించిన ఐపీ లాగిన్ వివరాలను మూడు వారాల్లో సమర్పించాలని ప్రతివాదులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

## చిరంజీవి కుమార్తెగా యంగ్ హీరోయిన్..?



మెగాస్టార్ చిరంజీవి వరుస సినిమాలతో అభిమానులను అలరించడానికి సిద్ధమయ్యారు. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా తర్వాత బాబీ దర్శకత్వంలో చిత్రం తెరకెక్కనుంది. 'వాల్తేరు వీరయ్య' తర్వాత వీరి కాంబోలో రానున్న ఈ సినిమాపై మెగా అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'ఖఎచీ' ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ, లోహిత్ నిర్మించనున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పుడీ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. మెగాస్టార్ చిరంజీవి వరుస సినిమాలతో అభిమానులను అలరించడానికి రెడీ అయ్యారు. సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు సినిమా రిలీజ్ కానుంది. దీని తర్వాత బాబీ కొల్లి డైరెక్షన్ లో ఓ మూవీ చేస్తున్నారు. ప్రస్తుతానికి చజష్ట్రఅతీబదీశీఎఎ2, వీజు+ూ 158 వంటి వర్కింగ్ టైటిల్స్ తో ఈ చిత్రాన్ని పిలుచుకుంటున్నారు. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత చిరు – బాబీ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అందరిలో ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఒక ఆసక్తికరమైన న్యూస్ సోషల్ మీడియాలో నెట్టింట చక్కర్లు కొడుతోంది.చిరంజీవి – బాబీ సినిమాలో మరో హీరో ఉంటాడని ఎప్పటి నుంచో టాక్ నడుస్తోంది. తమిళ స్టార్ హీరో కార్తీ కీలక పాత్రలో కనిపించనున్నారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఒక ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు టాక్ వచ్చింది. మోహన్ లాల్ ఇప్పటికే ఈ ప్రత్యేక పాత్ర చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు లేటెస్టుగా మరో వార్త చక్కర్లు కొడుతోంది. ఒకవేళ ఇదే నిజమైతే చిరు – మోహన్ లాల్ వంటి ఇద్దరు దిగ్గజ నటులను ఒకే ఫ్రేమ్‌లో చూడటం అభిమానులకు పెద్ద కంటి పండుగే అవుతుంది.

## మహిళల్ని అనే ముందు నువ్వు సంస్కారం నేర్చుకో..




నటుడు శివాజీ 'దండోరా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదంగా మారాయి. పబ్లిక్ వేదికపై ఉపయోగించిన కొన్ని పదాలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వ్యాఖ్యలకు గాయని చిన్మయి శ్రీపాద ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. మహిళలను ఉద్దేశించి ఇలాంటి భాష వాడటం సరికాదని, సంస్కృతి గురించి మాట్లాడే ముందు సంయమనం అవసరమని ఆమె వ్యాఖ్యానించారు. ఈ ఇద్దరి మధ్య మాటల యుద్ధం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉండగా, శివాజీ నటిస్తున్న 'దండోరా' సినిమా డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. టాలీవుడ్ నటుడు శివాజీ మరోసారి తన వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతున్నారు. ఆయన నటించిన 'దండోరా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ వేదికగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం పెద్ద చర్చకు దారితీశాయి. సినిమా గురించి మాట్లాడాల్సిన సందర్భంలో నేటితరం హీరోయిన్ల డ్రెస్సింగ్ స్టైల్‌పై శివాజీ చేసిన ఘాటు వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. హీరోయిన్లు పబ్లిక్ ఈవెంట్లకు వచ్చినప్పుడు పద్ధతిగా చీరలు కట్టుకోవాలని, గ్లామర్ పేరుతో హద్దులు మీరితే గౌరవం తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సావిత్రి, సౌందర్య వంటి పాతతరం నటీమణులను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, అప్పట్లో నటనకే ప్రాధాన్యం ఉండేదని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యల మధ్య ఆయన ఉపయోగించిన 'సామాన్లు', 'దరిద్రపు ములిలౌ' వంటి పదాలు తీవ్ర అభ్యంతరాలకు కారణమయ్యాయి. దీంతో సోషల్ మీడియాలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. ఒక వర్గం శివాజీ మాటల్లో భావం ఉందని మద్దతు తెలుపుతుంటే, మరో వర్గం మాత్రం పబ్లిక్ వేదికపై ఇలాంటి పదజాలం వాడటం అసలు సరికాదని విమర్శలు గుప్పిస్తోంది. ఈ వివాదంపై ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాద స్పందిస్తూ శివాజీపై తీవ్రంగా మండిపడ్డారు. ఎప్పటిలాగే సోషల్ మీడియా వేదికగా ఆమె తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. హీరోయిన్లను ఉద్దేశించి శివాజీ.. సామాన్లు, దరిద్రపు ములిలి వంటి పదాలు వాడటాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. "మీరు మాత్రం జీన్స్, హూడీలు వేసుకుంటారు. కానీ మహిళలు మాత్రం పద్ధతిగా ఉండాలా?" అంటూ ప్రశ్నించారు. భారతీయ సంస్కృతి గురించి మాట్లాడే హక్కు ఉంటే, అదే సంస్కృతిని పురుషులు కూడా పాటించాలని ఆమె వ్యాఖ్యానించారు. శివాజీకి అంతగా సంప్రదాయాలపై ప్రేమ ఉంటే దోతీలు కట్టుకుని, బొట్టు పెట్టుకుని, మెట్టెలు కూడా ధరించి తిరగాలని చిన్మయి ఎద్దేవా చేశారు. షూటింగ్ సెట్స్‌లోనూ, ప్రొఫెషనల్ వేదికలపై మహిళలను ఇలాగేనా గౌరవించేది అంటూ ఆమె ప్రశ్నించడం ఈ వివాదాన్ని మరింత వేడెక్కించింది. శివాజీ వ్యాఖ్యలకు చిన్మయి ఇచ్చిన కౌంటర్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. పలువురు నెటిజన్లు చిన్మయి ధైర్యంగా మాట్లాడిందంటూ మద్దతు తెలుపుతుంటే, మరికొందరు మాత్రం ఆమె ఈ అంశాన్ని అవసరంగా పెద్దది చేస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, ఇది వ్యక్తిగత అభిప్రాయాలకన్నా భాష, సంయమనం, ప్రొఫెషనల్ ప్రవర్తనపై పెద్ద చర్చగా మారింది. ఒక నటుడు పబ్లిక్ వేదికపై మాట్లాడేటప్పుడు మాటల ఎంపిక ఎంత ముఖ్యమో ఈ వివాదం మరోసారి గుర్తు చేస్తోందని పలువురు అంటున్నారు. ఈ మాటల యుద్ధం ఎంతవరకు కొనసాగుతుంది, చిన్మయి వ్యాఖ్యలకు శివాజీ స్పందిస్తాడా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా, శివాజీ కీలక పాత్రలో నటిస్తున్న 'దండోరా' సినిమా ఈ నెల 25న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com